

వరంగల్ చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద గణపతిని క్రేన్ సహాయంతో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

నవరాత్రులు భక్తుల విశేష పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. డప్పుచప్పుళ్లు, ఆడబిడ్డల కోలాటాలు, యువతీయువకుల కేరింతల నడుమ శోభాయాత్రగా తీసుకెళ్లి చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం కనులపండువగా సాగిన నిమజ్జనోత్సవానికి భక్తజనులు అశేషంగా తరలిరాగా, దారులన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనాలను పూలు, అరటి ఆకులతో అందంగా అలంకరించగా తీరొక్కరంగు విద్యుద్దీపాల వెలుగుల్లో లంబోదరుడు మెరిసిపోయాడు. జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై.. గణపతి బప్పా మోరియా' నినాదాలు చేస్తూ.. వెళ్లి రావయ్యా గణపయ్యా.. వచ్చే ఏడాదికి మళ్లీ రావయ్యా అంటూ సాగనంపారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంతో పాటు జిల్లాలోని నిమజ్జన ప్రాంతాలు భక్తులతో సందడిగా కనిపించగా తెల్లవారుజాము వరకు నిమజ్జనం కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో అంతటా ప్రశాంతంగా ముగిసింది.

- నమస్తే నెట్‌వర్క్, సెప్టెంబర్ 16



భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద విఘ్ననాయకుడి నిమజ్జనం





కారు డిక్కీలో వినాయకుడు



మహబూబాబాద్‌లో శోభాయాత్ర..

# బైబై గణేశా


## గంగ ఒడికి చేరిన వినాయకుడు

- ఉమ్మడి జిల్లా అంతటా ఘనంగా నిమజ్జనం
- కనులపండువగా శోభాయాత్ర





బైక్‌పై నిమజ్జనానికి..





హనుమకొండలోని పద్మాక్షి గుండంలో..



వినాయకుడిని నిమజ్జనానికి తీసుకొస్తున్న బాలిక



జనగామలో గణనాథుడి శోభాయాత్ర..



హనుమకొండ పద్మాక్షి గుండం వద్దకు వినాయకుడిని తీసుకవస్తున్న భక్తులు







రిక్షాలో నిమజ్జనానికి వస్తున్న గణపయ్య, వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేస్తున్న బాలిక



హనుమకొండ చౌరస్తాలో భక్తులు



వరంగల్ చిన్నవడ్డేపల్లి చెరువులో..



హనుమకొండలో గణనాథులతో మహిళలు..



ములుగు జిల్లా కేంద్రంలో..



హనుమకొండలో నిమజ్జనానికి వాహనంలో తరలివస్తున్న భారీ వినాయకుడు



హనుమకొండ చౌరస్తాలో నిమజ్జనానికి వాహనాల్లో తరలుతున్న వినాయక ప్రతిమలు

### నాలుగు సిలిండర్లు తీసుకున్నా.. నయాపైసా పడలేదు



''మాది మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామం. నా గ్యాస్ కనెక్షన్ నంబర్ 654191. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ ఇస్తామని చెప్పినప్పటి నుంచి నేను నాలుగు సిలిండర్లు తీసుకున్నా. కానీ ఇప్పటివరకు ఒక్కదానికి కూడా సబ్సిడీ పడలేదు. ఎన్నికలప్పుడు గ్యాస్ సబ్సిడీ, కరెంట్ బిల్లు మాఫీ చేస్తరని చెబితే నమ్మి ఓట్లు వేసినం. ఇదేనా ప్రజాపాలన అంటే. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలైతె లేవు. గ్యాస్ సబ్సిడీ రాక ప్రతి సిలిండర్‌కు రూ.400 నుంచి రూ.500 వరకు నష్టపోతున్నా. ఇప్పటికైనా గ్యాస్ సబ్సిడీ వేస్తరో లేదో చూడాలె.''

– మేకల నరేశ్, పర్వతగిరి, మహబూబాబాద్ మండలం

ఈ సమస్య మేకల నరేశ్ ఒక్కడిదే కాదు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న వినియోగదారుల్లో సగం కంటే ఎక్కువ మందికి గ్యాస్ సబ్సిడీ అందడం లేదు. మహాలక్ష్మి, గృహజ్యోతి పేరిట ఉచిత కరంటు, రూ.500కే వంట గ్యాస్, ప్రతి మహిళకు రూ.2,500, రైతుభరోసా రూ.15వేలు, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యమకారులకు 250 గజాల స్థలం.. పింఛన్ పెంపు ఇలా ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ కొద్దిమందికే అమలుకావడంపై అర్హులైన వారిని నిరాశకు గురిచేసింది. ముఖ్యంగా పేద, మధ్యతరగతికి నిత్యం వినియోగించే వాటిలో ఫ్రీ కరంటు, గ్యాస్ సబ్సిడీ అందకపోవడంపై వారిలో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఎన్నికలప్పుడు ఆర్భాటంగా హామీలిచ్చిన రేవంత్‌రెడ్డి, తీరా అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా వాటి ఊసెత్తడం లేదని ఇదేనా 'ప్రజాపాలన' అంటూ ప్రశ్నిస్తున్నారు.

*- మహబూబాబాద్/జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 16(నమస్తే తెలంగాణ)*



హనుమకొండలో దరఖాస్తుదారులతో కిటకిటలాడుతున్న స్వీకరణ కేంద్రం (ఫైల్)

## కాంగ్రెస్ 'ప్రజాపాలన'పై జనాగ్రహం

- ఆరు గ్యారెంటీల దరఖాస్తులు ఎక్కడికక్కడే
- కొద్దిమందికే అందుతున్న పథకాలు
- రైతుభరోసా, పింఛన్ పెంపు, మహిళలకు రూ.2500 ఏవీ ?
- ఆశగా ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు


# గ్యాస్ సబ్సిడీ ఉత్తదేనా?

## ఫ్రీ కరంటు ఏమాయె.. రేవంత్ హామీలన్నీ నీటి మూటలేనా?


ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి నేడు ప్రజాపాలన సంబురాలకు సిద్ధమైంది. కేవలం రూ.500 కు గ్యాస్(మహాలక్ష్మి), 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ (గృహజ్యోతి) మాత్రం అమలు చేయగా అవి కూడా కొంత మందికే సరిపెట్టారు. ఈ పథకం చాలామందికి అమలు కాక విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. గ్యాస్ సబ్సిడీది అదే పరిస్థితి. ఎన్నికల ముందు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. మహబూబాబాద్ జిల్లాలో 13 గ్యాస్ ఏజెన్సీలుండగా వాటి పరిధిలో 1,91,923 మంది వినియోగదారులు ఉన్నారు. ఇందులో 1.50లక్షల మంది గ్యాస్ సబ్సిడీకి అర్హులు. కానీ వీరిలో సగం మందికి కూడా సబ్సిడీ రావడం లేదు. గ్యాస్ సబ్సిడీ రావడం లేదని అధికారులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకుండా పోతున్నది.

**భూపాలపల్లిలో 6.43 లక్షల దరఖాస్తులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 6,46,303 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయి. ముఖ్యంగా ప్రతి మహిళకు రూ.2500 పథకానికి 1,20,820 దరఖాస్తులు రాగా, రూ.500కే గ్యాస్ కోసం 1,16,339, రైతుభరోసా కోసం 66,733, కౌలు రైతు పథకానికి 7,566, ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,25,492, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కోసం 1,088, ఉచిత విద్యుత్ కోసం 88,499, దివ్యాంగుల పింఛన్ కోసం 3,807, ఇతర పింఛన్ల కోసం 25,316 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో గ్యాస్, ఫ్రీ కరంటు మాత్రమే కొంతమందికి అందుతుండగా ఇతర ఏ పథకం కూడా అమలుకు నోచుకోలేదు. జిల్లాలో మొత్తం 56,795 మంది పింఛన్‌దారులు ఉండగా సర్కారు రెండింతలు చేస్తానన్న హామీ ఇప్పటికీ నెరవేరక ఆశగా ఎదురుచూస్తున్నారు.



### గ్యాస్ సబ్సిడీ వస్తలేదు..



గ్యాస్ సబ్సిడీ పైసలు పడతలేవు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల ముందు ఒక మాట గెలిచినాక మరొక మాట చెబుతున్నారు. రూ.1000 గ్యాస్ మొద్దుకు డబ్బులు పెట్టి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చాలీచాలని ఆదాయంలో నిత్యావసర సరుకుల ఖర్చు పెరుగుతావున్నది. మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సబ్సిడీ కింద రూ.500 బ్యాంకులో వేస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు రాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సబ్సిడీ డబ్బులు వేయాలి. రైతులకు రైతుభరోసా, పెన్షన్‌దారుల పింఛన్ పెంచి ఇవ్వాలి.

– చింతల వీరయ్య, కైలాపూర్, చిట్యాల మండలం

# నేడు ప్రజాపాలన దినోత్సవం

## కలెక్టరేట్లలో జాతీయజెండాను ఆవిష్కరించనున్న మంత్రులు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మంగళవారం ప్రజాపాలన దినోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం 10గంటలకు అన్ని జిల్లాల కలెక్టరేట్లలో జరిగే కార్యక్రమాల్లో అతిథులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత ప్రసంగాలు, పలుచోట్ల అభివృద్ధిపై సమీక్షించనున్నారు. ఈమేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్లు తెలిపారు. వరంగల్‌లో జరిగే కార్యక్రమంలో ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండలో మంత్రి కొండా సురేఖ, ములుగులో మంత్రి సీతక్క, భూపాలపల్లిలో అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, మహబూబాబాద్‌లో ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, జనగామలో విప్ బీర్ల ఐలయ్య పాల్గొననున్నారు.

**ఎస్‌డీపీ, డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం**

వరంగల్ చౌరస్తా : ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఉదయం 11గంటలకు ఎంజీఎం బ్లడ్ బ్యాంకులో ఏర్పాటు చేసిన ఎస్‌డీపీ(సింగల్ డోనర్ ప్లేట్లెట్స్) కౌంటింగ్ మిషన్‌ని, కేఎంసీలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఐదో అంతస్తులో 14 యూనిట్లతో ఏర్పాటు చేసిన డయాలసిస్ విభాగాన్ని ప్రారంభించనున్నారు. కేఎంసీలో రూ.3.45 కోట్లతో నిర్మించే అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు.



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బంగారుపల్లిలో ఏర్పాటు చేసిన కంటెయినర్ పాఠశాల

- రాష్ట్రంలోనే తొలిసారి.. నేడు ప్రారంభించనున్న మంత్రి సీతక్క
- 'నమస్తే' కథనంతో గుడిసె కష్టాలు పోయాయంటూ ప్రజల కృతజ్ఞతలు

# బంగారుపల్లికి కంటెయినర్ బడి

ములుగు, సెప్టెంబర్ 16(నమస్తేతెలంగాణ)/కన్నాయిగూడెం : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బంగారుపల్లిలో కంటెయినర్ బడి ఏర్పాటైంది. పెంకుల గుడిసెలో అరకొర సౌకర్యాల నడుమ విద్యార్థులు చదువుకుంటున్న తీరుపై గత నెల 30న నమస్తే తెలంగాణలో 'బంగారుపల్లిలో పెంకుల బడి' శీర్షికన కథనం ప్రచురితం కాగా మంత్రి సీతక్క స్పందించి కార్పొరేట్ స్థాయి విద్యనందించాలని కలెక్టర్ దివాకర్‌ను ఆదేశించారు. ఈమేరకు రూ.13.50లక్షలు కేటాయించి 12 డ్యుయల్ డెస్కులు, చుట్టూ మహనీయుల ఫొటోలతో అద్భుతంగా తీర్చిదిద్దగా మంగళవారం మంత్రి ప్రారంభించనున్నారు. ఇలాంటి బడి రాష్ట్రంలోనే మొదటిది కాగా విద్యార్థుల కష్టాలను వెలుగులోకి తీసుకొచ్చిన 'నమస్తే' పత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.